మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 14.5.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 339 ‖ వెల (Price) రూ.6.50 | విదియ

బుధవారం, సూర్యోదయం: 5-44, సూర్యాస్తమయం: 6-40. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: విదియ రాత్రి 2-29 వరకు. నక్షత్రం: అనురాధ పగలు 11-48 వరకు, తర్వాత జ్యేష్ఠ. వర్జ్యం: సాయంత్రం 5-54 నుంచి రాత్రి 7-40 వరకు. రాహుకాలం: పగలు 12-12 నుంచి రాత్రి 1-49 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-46 నుంచి పగలు 12-38 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 4-27 నుంచి మర్నాడు ఉదయం 6-13 వరకు. వృషభ సంక్రమణం రాత్రి 12-11 గంటలకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

జూన్ 12న రాష్ట్రానికి నైరుతి

ఈనెల 27న కేరళ తీరాన్ని తాకే అవకాశం

భారత వాతావరణశాఖ చల్లటి కబురు

›6

సీజేఐగా నేడు బీఆర్ గవాయ్ బాధ్యతలు

పదవి చేపట్టనున్న రెండో దళిత న్యాయమూర్తి

జస్టిస్ ఖన్నా పదవీ విరమణ

›3

మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు

కేసీఆర్ గీసిన గీత దాటను.. ఆయన నిర్ణయమే శిరోధార్యం

కేటీఆర్ నాయకత్వంలో పనిచేస్తా!

నా లీడర్ కేసీఆర్.. నేను కేసీఆర్ సైనికుడిని

కేసీఆర్ ఆదేశిస్తడు.. హరీశ్‌రావు పాటిస్తడు

కేసీఆర్ ఆదేశాలే మా అందరికీ అంతిమం

కేటీఆర్‌కు నాయకత్వాన్ని అప్పగిస్తే స్వాగతిస్తా

సంపూర్ణంగా సహకరిస్తా.. కలిసి పనిచేస్తా..

పార్టీలో నాయకత్వ పంచాయితీ లేనే లేదు

సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారం చేస్తున్నరు

దీనిపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశాం

కుండబద్దలు కొట్టిన మాజీ మంత్రి హరీశ్‌రావు

పార్టీ నాయకత్వాన్ని కేటీఆర్‌కు అప్పగించాలని కేసీఆర్ నిర్ణయిస్తే, దాన్ని సంపూర్ణంగా స్వాగతిస్తా. కచ్చితంగా నూటికి నూరు శాతం కేటీఆర్‌కు సహకరిస్తా. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీ నిర్ణయాన్ని, కేసీఆర్ నిర్ణయాన్ని శిరసావహిస్తానే తప్ప గీత దాటే వ్యక్తిని కాదు నేను.

- హరీశ్

హైదరాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ): పరిపాలన చేతగాక, గులాబీ నేతలను నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేక, బీఆర్ఎస్‌లో నాయకత్వ వివాదమంటూ సోషల్ మీడియాలో కాంగ్రెస్ చేస్తున్న కుట్రపూరిత ప్రచారానికి సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు చెంపపెట్టు సమాధానమిచ్చారు. బీఆర్ఎస్ ముఖ్య నేతల నడుమ ఎలాంటి విభేదాలుగానీ, ఆధిపత్య పోరుగానీ లేనే లేదని ఆయన కుండబద్దలు కొట్టినట్టు ప్రకటించారు. తద్వారా గులాబీ శ్రేణుల్లో అయోమయాన్ని సృష్టించేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు ఆయన తెరదించారు. సోషల్ మీడియా వేదికగా తనపై సాగుతున్నది కేవలం కొందరి దుష్ప్రచారమని, కట్టుకథ అని హరీశ్ స్పష్టంచేశారు. గత 25 ఏండ్లుగా తాను కేసీఆర్ గీసిన గీత దాటలేదని, ఇకపై కూడా దాటే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రదాత, మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడైన కేసీఆర్.. మున్ముందు పార్టీ నాయకత్వ బాధ్యతలను కేటీఆర్‌కు అప్పగిస్తే, తాను స్వాగతిస్తానని హరీశ్‌రావు నిర్ద్వంద్వంగా పేర్కొన్నారు. క్రమశిక్షణ ›6వ పేజీలో

పాకిస్థానే వచ్చి ప్రాధేయపడింది

మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరాన్ని తుడిచిన వాడి నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం. మన సైనిక శక్తి పాక్‌కు నిద్రపట్టనివ్వడం లేదు. పాక్ అణు బ్లాక్‌మెయిల్‌ను మన సైన్యం అపహాస్యం చేసింది. వణికిపోయిన పాక్ ప్రపంచం మొత్తం తిరుగుతూ అందర్నీ ప్రాధేయపడింది. కాల్పుల విరమణకు మన డీజీఎంవోని సంప్రదించింది.

- రెండు రోజులుగా ప్రధానమంత్రి మోదీ వ్యాఖ్యలు

విరమణ కోరామనడం పచ్చి అబద్ధం

కాల్పుల విరమణకు మేం ప్రాధేయపడినట్టుగా పచ్చి అబద్ధాన్ని భారత ప్రధాని చెప్తున్నారు. సింధూ జలాలను నిలిపివేయడం పాక్‌ను రెచ్చగొట్టడమే. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే 'కాల్పుల విరమణ' నిర్ణయం వీగిపోతుంది. సింధూ జలాల వివాదాన్ని పరిష్కరించకుంటే, పరిస్థితి యుద్ధ చర్యకు దారితీయొచ్చు.

- పాక్ విదేశాంగ శాఖ మంత్రి ఇషాక్ దార్

'వ్యూహాత్మక' వైఫల్యం

నాటి మాట

కాల్పుల విరమణ అతిపెద్ద తప్పిదం!

'మన సైన్యం వీరోచితంగా పోరాడుతూ గెలుపు వాకిట నిలబడ్డప్పుడు, గెలుస్తున్నప్పుడు.. పంజాబ్ ప్రాంతం రాగానే (మన సైన్యం దాని దరిదాపుల్లోకి రాగానే) కాల్పుల విరమణను ప్రకటించారు. అది కాంగ్రెస్ చేసిన అతిపెద్ద తప్పిదం. దాని ఫలితంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ ఏర్పడింది. నాడు ఆ కాల్పుల విరమణను మూడు రోజులు ఆలస్యంగా ప్రకటించి ఉంటే.. పీవోకే ఇప్పుడు భారత్‌లో అంతర్భాగంగా ఉండేది. పూర్తి కశ్మీర్‌ను గెలుచుకోకుండానే నాడు సీజ్‌ఫైర్ ప్రకటించారు'

- 2023లో కశ్మీర్ సవరణ బిల్లుపై లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంగా హోంమంత్రి అమిత్‌షా

ట్రంప్ జోక్యం భారత్ ఇరకాటం

అమెరికా అధ్యక్షుడి మధ్యవర్తిత్వ వ్యాఖ్యలతో చిక్కుల్లో పడిన మోదీ సర్కార్ ›3

భారత విదేశాంగ విధానంపై నీలినీడలు

కశ్మీర్‌పై ఇక ద్వైపాక్షిక విధానానికి స్వస్తి?

పాక్‌ను సంతోషపెట్టిన ట్రంప్ ప్రకటన

కాల్పుల విరమణతో మసకబారుతున్న మోదీ విశ్వసనీయత

భారత ప్రాంతీయ ఆధిపత్యాన్ని దెబ్బకొట్టిన అమెరికా జోక్యం

క్రమంగా అగ్రరాజ్యం విధేయ దేశంగా భారత్ మారుతున్నదా?

గ్లోబల్ పొలిటికల్ ఎకానమిస్ట్, కాలమిస్ట్ భీమ్ భుర్టెల్ విశ్లేషణ

అటు యుద్ధ వ్యూహాల్లోనూ, ఇటు దౌత్య సంబంధాలు నెరపడంలోనూ చోటుచేసుకున్న తప్పిదాలు.. దక్షిణాసియాలో భారత్ తన పట్టును తిరిగి పునరుద్ధరించుకోవడానికి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్తున్నాయని ప్రముఖ కాలమిస్ట్, నేపాల్‌కు చెందిన గ్లోబల్ పొలిటికల్ ఎకానమిస్ట్ భీమ్ భుర్టెల్ అభిప్రాయపడ్డారు. 26మంది అమాయకుల ప్రాణాలను బలిగొన్న పహల్గాం ఉగ్రదాడి, పాక్‌తో యుద్ధ ఉద్రిక్తతలు, దాని తదనంతర పరిణామాలు.. ప్రధాని మోదీ విశ్వసనీయతను మునుపెన్నడూ లేనంత సంకటస్థితిలోకి నెట్టాయని.. నాయకత్వ వైఫల్యాల నుంచి భారత్ బయటకు వచ్చి పునఃసమీక్షించుకోవాల్సిన అవసరముందని ఆయన వ్యాఖ్యానించారు. 'ఏషియా టైమ్స్'కు రాసిన తన తాజా వ్యాసంలో భారత్‌లోని పరిణామాలను ఆయన విశ్లేషించారు. భారత నాయకత్వ వైఫల్యాలు, అంతర్జాతీయ సమాజం దృక్కోణం గురించి కుండబద్దలు కొట్టారు. భీమ్ భుర్టెల్ వ్యాసంలోని ముఖ్యాంశాలివీ..

భీమ్ భుర్టెల్

''కశ్మీర్ సంక్షోభ సంక్లిష్టతల నేపథ్యంలో భారత అంతర్గత భద్రతావ్యవస్థలో దీర్ఘకాలంగా నెలకొన్న బలహీనతలను పహల్గాం దాడి తేటతెల్లం చేసింది. 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాక్, ఆక్రమిత కశ్మీర్‌లో వైమానిక దాడులను మోదీ ప్రభుత్వం చేపట్టింది. సైన్యం హోరాహోరీగా పోరాడుతున్న వేళ.. మోదీ ప్రభుత్వం కాల్పుల విరమణకు సంసిద్ధత వ్యక్తంచేయడం విస్మయపరుస్తున్నది. భారత విదేశాంగ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ అమెరికా మధ్యవర్తిత్వానికి మొగ్గు చూపారని గ్లోబల్ మీడియాలో వార్తలు వెలువడుతున్నాయి. అమెరికా ఒత్తిడితోనే మే 10న భారత్-పాక్ కాల్పుల ›2వ పేజీలో

మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన ఉద్యోగ సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్. చిత్రంలో నేతలు స్వామిగౌడ్, దేవీప్రసాద్, సుధాకర్‌రెడ్డి

ఉద్యోగుల కోసం సమరశంఖం

తెలంగాణ ఉద్యోగుల సమన్వయ కమిటీ ఆవిర్భావం

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులతో సరికొత్తగా ఏర్పాటు

ఉద్యోగులను విస్మరిస్తే ఉద్యమం తప్పదు: శ్రీనివాస్‌గౌడ్

ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన సీఎం: దేవీప్రసాద్

ఏ పథకాలను రద్దు చేసి అందాల పోటీలు, మూసీ ప్రక్షాళన, ఫోర్త్‌సిటీ కోసం ఖర్చుపెడుతున్నరో చెప్పాలి: స్వామిగౌడ్

ఉద్యోగులతో చర్చించి సమస్యలు పరిష్కరించాలి: విఠల్

ఉద్యోగులను కాదంటే సమరమే : పాతూరి సుధాకర్‌రెడ్డి

హైదరాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ సాధన కోసం ఉద్యమించిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులను విస్మరిస్తే ఊరుకునేది లేదని, సమస్యల పరిష్కారం కోసం ఉవ్వెత్తున ఉద్యమిస్తామని మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్ హెచ్చరించారు. ఉద్యోగులను కించపరిచేలా మాట్లాడిన ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లంతా కలిసి తమ డిమాండ్ల సాధన కోసం ఏకమైనట్టు చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, టీజీపీఎస్సీ (టీఎన్‌జీవో) మాజీ అధ్యక్షుడు దేవీ ప్రసాద్, తెలంగాణ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు విఠల్, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి, టీఎన్‌జీవో మాజీ ప్రెసిడెంట్ కారం రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమావేశమై ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులతో పాటు పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం 'తెలంగాణ ఉద్యోగుల సమన్వయ ›7వ పేజీలో

రేపటి జేఏసీ నిరసన వాయిదా

జూన్ 9న లక్ష మందితో జరగాల్సిన ధర్నాపై నిర్ణయం చైర్మన్‌కు అప్పగింత

ఆర్థికేతర సమస్యల పరిష్కారానికి మంత్రి భట్టి విక్రమార్క హామీ ›7

ఉద్యోగ జేఏసీ నేతలు మారం జగదీశ్వర్, శ్రీనివాస్‌రావు వెల్లడి

రెండోదఫాలో 2,500 కోట్ల అప్పు ›6

ఆర్బీఐ నుంచి ఈ వేలం ద్వారా తీసుకున్న రేవంత్ ప్రభుత్వం

ఈ నెల 6న 2వేల కోట్ల రుణం

సీబీఎస్ఈ - 12 ఫలితాల్లో 99% పాస్

జాతీయ స్థాయిలో రెండో స్థానంలో తెలంగాణ

సీబీఎస్ఈ పది ఫలితాలు కూడా విడుదల ›9

బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతమైన నేపథ్యంలో కేటీఆర్‌కు అభినందనలు తెలియజేస్తున్న ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, డీఎస్ రెడ్యా నాయక్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, వొడితల సతీశ్‌కుమార్, చల్లా ధర్మారెడ్డి, బానోత్ శంకర్‌నాయక్, గండ్ర వెంకటరమణారెడ్డి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, పార్టీ నేతలు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, నాగుర్ల వెంకటేశ్వర్లు, వాసుదేవరెడ్డి, సతీశ్‌రెడ్డి, మెట్టు శ్రీనివాస్ తదితరులు

కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి

సర్కారుపై విస్తృత పోరాటానికి సిద్ధంకావాలి

కాంగ్రెస్ అంతానికి ఎల్కతుర్తి సభతో ఆరంభం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో సమావేశం

హైదరాబాద్ మే 13 (నమస్తే తెలంగాణ): హామీలు అమలు చేయకుండా అడుగడుగునా ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ మోసాలను ఎక్కడికక్కడ ఎండగట్టాలని పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లో వరంగల్ ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కనీవినీ ఎరుగని రీతిలో వరంగల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభతో కాంగ్రెస్ అంతం ఆరంభమైందని అభివర్ణించారు. ఇదే ఉత్సాహంతో రాబోయే రోజుల్లో మరింత విస్తృత పోరాటాలు ›6వ పేజీలో

సీఎం రేవంత్‌రెడ్డిది విధ్వంసక పాలన

ఆయనది ప్రజావ్యతిరేక అభివృద్ధి నమూనా

కాంగ్రెస్ పాలనలో పర్యావరణానికి హాని

భవిష్యత్ తరాలకు పొంచి ఉన్న ప్రమాదం

ఇదే కొనసాగితే మరో ప్రజాఉద్యమం తప్పదు

ప్రజలు మరో ప్రత్యామ్నాయానికి తెరతీస్తారు

రౌండ్‌టేబుల్ భేటీలో ప్రొఫెసర్ హరగోపాల్

ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్నసీఎం: వక్తలు

హైదరాబాద్ సిటీ బ్యూరో, మే 13 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విధ్వంస పాలన సాగిస్తున్నారని ప్రొఫెసర్ హరగోపాల్ ధ్వజమెత్తారు. ఆయన ప్రజావ్యతిరేక అభివృద్ధి నమూనాను అమలు చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీపీజేఏసీ), ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ›6వ పేజీలో

ధాన్యం కొనుగోలు చేయాలని మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా జటప్రోల్‌లో రాస్తారోకో చేస్తున్న రైతులు

కొనుగోలు వెతలు రోడ్డెక్కిన రైతులు

- వడ్లు కొనాలని పలుచోట్ల రాస్తారోకో
- వీపనగండ్లలో తహసీల్దార్ నిలదీత ›11
- నిర్మల్ జిల్లాలో అధికారుల నిర్బంధం
- అప్పుల బాధతో మరోరైతు ఆత్మహత్య